10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 5 అక్టోబర్ 2024 | పేజీలు 8





బౌరంపేట్ రోడ్డులో మరో అక్రమ కమాన్ నిర్మాణాన్ని వదిలేసిన అధికారులు..




# సీసీరోడ్డుకు దిష్టి తీసినట్టు..

# “మొక్కుబడి” చర్యలు

- బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమి కబ్జాలపై మొరాయిస్తున్న రెవెన్యూ చర్యలు..
- 227 కబ్జాలోని గాయత్రినగర్‌లో కమాన్ మాత్రమే తొలగించి చేతులు దులుపుకున్న రెవెన్యూ..
- బౌరంపేట్ రోడ్డులో ఏర్పాటు చేసిన “కమ్మ సేవాసమితి కమాన్‌పై చర్యలకు మినహాయింపు..
- చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి.. 227లో సీసీరోడ్డు నిర్మాణంపై చర్యలు శూన్యం..
- రూ.60 లక్షల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం.. కమ్మ సంఘం కళ్యాణ మండపం కోసమా..?
- 227 ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్‌లు, ధరణీ రిజిస్ట్రేషన్‌లు యధాతథం..
- పట్టా పాసు బుక్కులు ఇచ్చారు.. ఇపుడు కమ్మ సంఘం కళ్యాణ మండపానికి సీసీరోడ్డు వేశారు..
- హైకోర్టులో కేసులెందుకు..? అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఎందుకు..? దీనికో రెవెన్యూ పరిరక్షణ..

## ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుకి దిష్టి తీసినట్టు! “పెన్ పవర్” కథనానికి పాక్షిక స్పందన..?

మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,
పెన్ పవర్, అక్టోబర్ 4:

అధికారుల చర్యలకు అర్థాలే వేరు అన్న చందంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు.. అక్రమార్కుల కబ్జాలకు కావల్సిన సదుపాయాలు కల్పిస్తున్న మేడ్చల్ జిల్లా యంత్రాంగం ప్రజలను బఫూన్‌లను చేస్తోందా..? పరిరక్షణా బాధ్యత పక్కనపెట్టి.. ప్రభుత్వ భూములు పరులకు కట్టబెట్టేందు కంకణం కట్టుకున్నారు.. ఈ మహోన్నతమైన యజ్ఞానికి ఓ జిల్లా అధికారి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. దీనికితోడు పంచాయతీరాజ్ ఎస్‌డిఎఫ్ నిధుల పేరిట సర్వే నెం.227 ప్రభుత్వ భూమిగా చూపించకుండానే,ఓ ప్లాట్ నెంబర్‌తో ప్రపోజల్ పెట్టడం..! జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ జారీచేయడం..! ఎస్‌డిఎఫ్ నిధుల దుర్వినియోగం చేస్తూ కబ్జాదారులకు సీసీరోడ్లు నిర్మించడం చకచకా జరిగి పోతున్నాయి.. ఇదంతా “యాదృచ్ఛికమా..? అధికారులకు తెలిసే చేస్తున్న సహకారమా..? అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్




ప్రభుత్వ స్థలంలో అక్రమ సీసీరోడ్డు నిర్మాణం.. కమ్మ సంఘం భవనం కమాన్ ఏర్పాటు..


-2లో



పెన్ పవర్ వార్తకు పాక్షిక స్పందన.. కమాన్ కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు..

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

- డిఎంహెచ్ఓకి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు..
- మూడుచింతల పల్లిలోని కామిడి వీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.
- ఔట్ పేషెంట్‌ల సంఖ్య పెంచేందుకు ఆశా వర్కర్‌లు ఇంటికి వెళ్ళి ప్రచారం చేయాలి..
- సౌకర్యాలు వందశాతం వినియోగించాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు..




మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 4:ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం కల్పించిన మౌళిక వసతులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు.. మూడుచింతల పల్లిలోని కామిడి వీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు..

-4లో

# జర్నలిస్టులపై కేసులు పెట్టడం సరికాదు: సుప్రీంకోర్టు..

- భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన ఉత్తర్వులు..
- ప్రభుత్వాన్ని విమర్శిస్తే..! జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టొద్దంటూ నోటీసులు..
- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) ప్రకారం జర్నలిస్టుల హక్కులకు రక్షణ ఉంటుంది..
- ఓ జర్నలిస్టు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు..



-4లో


# సీసీరోడ్డుకు దిష్టి తీసినట్టు.. "మొక్కుబడి" చర్యలు..



227 ప్రభుత్వ భూమిలో నోటీసులు ఇచ్చి, చర్యలు తీసుకోని, 400 గజాల్లో అక్రమ షెడ్డు..



అధికారులు జాలిచూపిస్తున్న అక్రమ కంటైనర్‌లు..227 ప్రభుత్వ భూమిలో..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2 khy show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.


| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq. yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951994277

400 గజాల అక్రమ షెడ్డుకు దుండిగల్ తహశీల్దార్ ఇచ్చిన నోటీసు..



Sat Oct 05 2024 9:32:15 PM

Registration & Stamps Department
Government of Telangana
STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

Application Number: 79924
Statement Number: 170461354

Having searched for a statement giving particulars of registered acts and encumbrances if any, in respect of the under mentioned property
Village: BAHADURPALLE, Survey Number: 227,227/1,

Search has been made in Book 1 and in the indexes relating to 41 years from 01-01-1983 to 03-10-2024 for acts and encumbrances affecting the said property, and that on such search the following acts and encumbrances appear.

| Sl. No. | Description of the Property | Registration Date Execution Date Presentation Date | Nature of Deed Market Value Consideration Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No. CD No. Doct No./Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|---|
| 1/118 | VILL/COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE, BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 PLOT: 589 590 EXTENT: 380SQ.Yds BUILT: 100SQ. FT NORTH SIDE PART OF PLOT Boundaries: [N]: PLOT.NO.591 [S] PART OF PLOT.NO.589 (SOUTH SIDE PART) [E]: PLOT.NOS.563 & 564 [W]: 30' WIDE ROAD Link Doct: 4944/1983 Book-1 of SRO 1504 Link Doct: 4424/2024 Book-1 of SRO 1504 | (R) 25-09-2024 (E) 31-07-2024 (P) 25-09-2024 | 0101 Sale Deed Mkt.Value:Rs. 2735000 Cons.Value:Rs. 2735000 | 1.(EX)VADA SUVARCHALA 2.(EX)VENKATARAMANA V 3.(CL)KOLLI PADMAVATHI | 0/0 12065/2024 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| 2/118 | VILL/COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE, BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 PLOT: 327-B EXTENT: 320SQ.Yds Boundaries: [N]: PLOT.NO.326-B [S] PLOT.NO.328-B [E]: 30' WIDE ROAD [W]: PLOT.NO.330-B Link Doct: 2835/1982 Book-1 of SRO 1504 | (R) 25-09-2024 (E) 21-09-2024 (P) 21-09-2024 | 0101 Sale Deed Mkt.Value:Rs. 2240000 Cons.Value:Rs. 2240000 | 1.(EX)PERUMALA NIRMALA 2.(EX)PERUMALA VENKATA PAVAN KUMAR 3.(EX)SRI VIDYA PULI 4.(EX)KOMARABOINA SIREESHA 5.(CL)D ANIL | 0/0 12040/2024 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| 3/118 | VILL/COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE, BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 228 PLOT: 161 EXTENT: 261SQ.Yds Boundaries: [N]: PLOT.NO.160 [S] NEIGHBOURS LAND [E]: PLOT.NO.127 [W]: 30' WIDE ROAD Link Doct: 1872/1982 Book-1 of SRO 1504 Link Doct: 924/2016 Book-1 of SRO 1523 | (R) 04-09-2024 (E) 04-09-2024 (P) 04-09-2024 | 0101 Sale Deed Mkt.Value:Rs. 1827000 Cons.Value:Rs. 1827000 | 1.(EX)DHARMAPURI PRASANNA 2.(EX)NALLABELLI RADHIKA 3.(CL)DASARI SHYAM RAO | 0/0 11324/2024 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| 4/118 | VILL/COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE, BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 228 PLOT: 256 257 EXTENT: 640SQ.Yds Boundaries: [N]: 30' WIDE ROAD [S] PLOT.NO.258 [E]: 40' WIDE ROAD [W]: PLOT.NO.265 & 266 Link Doct: 8982/2000 Book-1 of SRO 1504 Link Doct: 184/2001 Book-1 of SRO 1504 Link Doct: 2937/1981 Book-1 of SRO 1504 | (R) 29-08-2024 (E) 29-08-2024 (P) 29-08-2024 | 0101 Sale Deed Mkt.Value:Rs. 4480000 Cons.Value:Rs. 4480000 | 1.(EX)KASUKURTHI RAJESH 2.(CL)RAVELLA PRIYANKA | 0/0 11105/2024 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| | VILL/COL: | | | | |

227 ప్రభుత్వ భుమిలో ఆగష్టు, సెప్టెంబర్ నెలలో యధావిధిగా రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ..

**సురేందర్ రెడ్డి అక్రమ "షెడ్డుకు ముడుపులే ముట్టాయో"..? కంటైనర్‌లతో కబ్జాలకు కమిట్‌మెంట్ ఇచ్చారో.. సీసీరోడ్డుకు దక్షిణే చెల్లించుకున్నారో..? తెలియదు కానీ ఐదు నెల్లుగా షెడ్డుపై చర్యల్లేవు..! రెండు నెల్లుగా సీసీరోడ్డు పనులకు ఆటంకం లేదు..! కంటైనర్‌లతో కబ్జాపై చర్యల ఊసే లేదు.. ఈ విషయంలో ఓ జిల్లా అధికారి బహిరంగంగా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. అందుకే వార్తలు రాస్తున్న ఏకైక దినపత్రిక పెన్ పవర్ ప్రతినిధిపై అక్రమ కేసు బనాయించడం వెనుక..! జిల్లా అధికారి ప్రమేయం ఉన్నట్టు తెలుస్తోంది..! అందుకే ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా అక్రమ సీసీరోడ్డును పూర్తి చేశారని విమర్శలు లేకపోలేదు.. సీసీరోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వ భూమి కబ్జాదారులకు సర్కారు నిధులతో నిర్మాణం చేపట్టడం అధికారుల సహకారానికి నిదర్శనం..?**

## సురేందర్ రెడ్డి షెడ్డుపై.. మరో రెండు కంటైనర్‌లపై చర్యలేవి..?

"ఆవు చేలోమేస్తే..! దూడ గట్టున మేస్తుందా"..? అన్న చందంగా దుండిగల్ గండిమైసమ్మ రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు.. కింది స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు 227 ప్రభుత్వ భూమిని కబ్జాదారులకు ధారాదత్తం చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు.. అధికారుల విధుల్లో పారదర్శకత లోపిస్తుంది.. అదేంటో సాక్ష్యాలు చూడవచ్చు.. బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో 400 గజాల్లో బిల్డర్ సురేందర్ రెడ్డి నిర్మించిన అక్రమ షెడ్డుకు "2024 మే 7న" దుండిగల్ తహశీల్దార్ నోటీసులు జారీచేశారు.. నేటికి సుమారు 5 నెలలు గడిచినా షెడ్డుపై చర్యలు లేకపోగా..! షెడ్డు పక్కనుండి 227 ప్రభుత్వ భూమిలోని కమ్మ సంఘం కళ్యాణ మండపానికి సీసీరోడ్డు నిర్మాణం చేపట్టడం గమనార్హం.. బౌరంపేట్ రోడ్డులో 600 గజాల స్థలం ఆక్రమించి, చదును చేసి రెండు కంటైనర్‌లను పెట్టారని వార్తా కథనాలతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యల్లేవు..

## పెన్ పవర్ కథనానికి.. పాక్షిక స్పందన.. అంతా రెవెన్యూ మాయ..?

బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిపై అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది.. రెండు నెలలుగా, సర్కారు స్థలంలో సీసీరోడ్డు నిర్మాణం చేపడుతున్నారని వార్తలు ప్రచురించినా.. కబ్జాదారులు సీసీరోడ్డు నిర్మాణం పూర్తిచేసి సవాల్ విసిరారు.. ఈ వ్యవహారంలో మేడ్చల్ జిల్లా అధికారి సహకారంతోనే సీసీరోడ్డు నిరాటంకంగా కొనసాగిందని ఆరోపణలూ వచ్చాయి.. శుక్రవారం పెన్ పవర్ దినపత్రికలో "కబ్జాదారుల కోసం.. సీసీరోడ్డు నిర్మాణం".. అన్న శీర్షికతో వార్తను ప్రచురించగా జిల్లా అధికారుల ఆదేశాలతో దుండిగల్ ఆర్ఐ అవినాష్ కొత్తగా ఏర్పాటు చేసిన "కమ్మ సేవాసమితి కళ్యాణ మండపం" రెండు కమాన్‌లకు గాను.. తూతూ మంత్రంగా ఒక కమాన్ మాత్రమే కూల్చివేసి చేతులు దులుపుకున్నారు.. బౌరంపేట్ రోడ్డులో ఉన్న మరో కమాన్‌కి మినహాయింపు ఇచ్చారు.. చర్యలు తీసుకో లేదని సిబ్బందిని ప్రశ్నించగా..? ఒక కమాన్ మాత్రమే చెప్పారని సెలవిచ్చారు..

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిని కబ్జాదారులకు కట్టబెట్టేందుకే రెవెన్యూ అధికారులు మొగ్గుచూపుతున్నారు.. సర్కారు భూములను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం..! కార్యాలయా లకే పరిమితమై కబ్జాదారులకు పరోక్షంగా సహకరిస్తున్నట్టు స్పష్టమవుతుంది.. 227 ప్రభుత్వ భూమిలో సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు నిర్మాణానికి 2024 మే 7న 10 రోజుల వ్యవధిలో చర్యలకు దుండిగల్ తహశీల్దార్ నోటీసులు జారీ చేసి 5 నెలలు గడిచినా..! నేటికీ చర్యలు శూన్యం..! 2023. ఏప్రిల్ 29న అప్పటి కలెక్టర్ పంచాయతీరాజ్ ఎస్‌డిఎఫ్ నిధులతో ప్రభుత్వ భూమిలో రూ.60 లక్షల వ్యయంతో సీసీరోడ్డు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ జారీచేశారు.. గత పదేళ్ళుగా ఏడాదికి ఒకటి రెండు రిజిస్ట్రేషన్‌లు దొంగచాటుగా చేసేవారు.. 2022హాజనవరి నుండి నిరంతరాయంగా ధరణీ రిజిస్ట్రేషన్‌లు, మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ జోరందుకుంది.. 227 అక్రమ రిజిస్ట్రేషన్‌లపై "పెన్ పవర్" దినపత్రికలో రెండున్నర ఏళ్ళు వరుస కథనాలు ప్రచురించగా.. మొక్కుబడి చర్యల్లో భాగంగా "తూతూ మంత్రంగా 2024 జూన్ 28న మేడ్చల్ జిల్లా రిజిస్టార్‌కి..! నిప్పుల మీద నీళ్ళు చల్లినట్లు,
దుండిగల్ తహశీల్దార్ రిజిస్ట్రేషన్‌లు నిలిపి వేయాలని 7 పేజీల లేఖ బురదలో పోసిన పన్నీరులా తయారైంది.. అది కేవలం అధికారుల బాధ్యతా రహితాన్ని సూచించే విధంగా ఉందని..! యధావిధిగా కొనసాగుతున్న 227 ప్రభుత్వ భూమిలో రిజిస్ట్రేషన్‌లతో తేటతెల్లం అయింది..

బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ప్రెస్‌మీట్..






ఫేక్ డాక్యుమెంట్‌ల సృష్టి కర్త, ప్రధాన నిందితురాలు పద్మజా రెడ్డి..

# ఫేక్ డాక్యుమెంట్‌ల...

# ముఠామేస్త్రీ అరెస్ట్..!

**భూమి నిజం.. డాక్యుమెంట్లు అబద్ధం..**

**ప్రధాన నిందితురాలు కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నేత పద్మజ ముఠా అరాచకాలు..**

నిందితులతో సంబంధం ఉన్న బీఆర్ఎస్ నాయకుల కబ్జాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని..! ఈ నకిలీ డాక్యుమెంట్‌ల తయారీకి సహకరించిన ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు చేయాలని, బీజేపీ నేత ఆకుల సతీష్ డీసీపీ సురేష్ కుమార్‌ను కోరారు.. ఫేక్ డాక్యుమెంట్‌లు, గాజులరామారం కాల్పుల ఘటన, అక్రమ ఆయుధం కేసులో ముద్దాయి బీఆర్ఎస్ నేత నరేష్..! దుండిగల్ మల్లంపేట్ కేవిఆర్ లేఅవుట్ పార్కుల కబ్జా, కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే అనుచరురాలు పద్మక్క కబ్జాలు తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్.. మొత్తం మీద టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అనుచరులు కుత్బుల్లాపూర్‌లో కబ్జాలే కాకుండా.. ఆక్రమణలు అక్రమ రిజిస్ట్రేషన్‌లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వారి అనుచరులపైనే కాకుండా సహకరించిన ఈ ప్రజా ప్రతినిధులపై కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు..

**ఆకుల సతీష్ ముదిరాజ్, బీజేపీ నేత..**

- బాలనగర్ డీసీపీ సురేష్ కుమార్ విలేఖరుల సమావేశం..
- అధికారులను బురిడి కొట్టించి..! ఫేక్ డాక్యుమెంట్‌ల సృష్టి కర్త బీఆర్ఎస్ నాయకురాలు అరెస్ట్ రిమాండ్..
- బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా చిత్రీకరిస్తూ,వారి ఆస్తులకి నకిలీ డాక్యుమెంట్లు సృష్టిస్తున్న వైనం..
- మోసాలకు పాల్పడుతున్న ల్యాండ్ మాఫియా ముఠా మేస్త్రీ పద్మజ.. మరో ఐదుగురు అరెస్ట్..
- కొందరు అధికారుల ప్రమేయం కూడా ఉన్నట్టు తేల్చిన పోలీసులు..
- నిందితులను కోర్టు ద్వారా కస్టడీకి తీసుకుని కన్‌ఫెషన్‌తో.. అధికారులను గుర్తింపు..
- ఈ ముఠాపై పలుచోట్ల 6 కేసులు ఉన్నట్లు ప్రెస్‌మీట్‌లో వెల్లడించిన డీసీపీ సురేష్ కుమార్..
- హయత్‌నగర్, మీర్‌పేట్, మేడిపల్లి, సుల్తాన్ బజార్, మైలార్ దేవ్‌పల్లిలో ఈ ముఠాపై కేసులు..





*ఖాళీగా ఉన్న ఇళ్ళ ప్లాట్‌లు గుర్తించి.. స్థల యజమానులు సమీపంలో లేరనే సమాచారంతో..! ఫేక్ ల్యాండ్ డాక్యుమెంట్లు సృష్టించి సొమ్ము చేసుకుంటున్న ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించిన ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. అధికారులను బురిడీ కొట్టిస్తూ.. రాజకీయ పార్టీని అడ్డు పెట్టుకుని ఫేక్ డాక్యుమెంట్‌లు దందా చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది.. ఈ ముఠాకు మేస్త్రీగా కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు పద్మజా రెడ్డి అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క ప్రధాన నిందితురాలుగా పోలీసుల విచారణలో తేల్చారు.. ఈ వ్యవహారంలో పలువురు అధికారులకు సంబంధం, ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు.. నిందితులను కోర్టు ద్వారా కస్టడీలోకి తీసుకుని తదుపరి విచారించనున్నట్లు డీసీపీ సురేష్ కుమార్ పేర్కొన్నారు.. ఈ ఆరుగురు ముఠా సభ్యులపై మూడు కమిషనరేట్‌లలో ఆరు కేసులు ఉన్నాయని పోలీసులు వివరించారు.. హయత్‌నగర్, మీర్‌పేట్, మేడిపల్లి, సుల్తాన్ బజార్, మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లలో ఈ ముఠాపై కేసులు ఉన్నట్లు డీసీపీ సురేష్ కుమార్ విలేఖరుల సమావేశంలో తెలిపారు..*

## ముఠామేస్త్రీ మహిళతో పాటు.. మరో ఐదుగురు నిందితులు..

నేరం చేసి తప్పించుకోవడం అంత సులభం కాదని జీడిమెట్ల పోలీసులు నిరూపించారు.. నేరస్తులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని డీసీపీ సురేష్ కుమార్ మీడియాతో ప్రస్తావించారు.. గత కొంత కాలంగా బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా చిత్రీకరిస్తూ..! వారి పేర్లతో ఉన్న భూములపై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న ప్రధాన నిందితురాలు పద్మజా రెడ్డి అనే మహిళతో పాటు మరో ఐదుగురు.. (1).. ప్రేమ్ కుమార్(37).. (2)..గగనం నరేంద్ర(25).. (3)..వట్రం రవి శంకర్ (38).. (4)..మేకల హరీశ్ (36) 5)రేపాక కరుణాకర్(34).. నిందితుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి ప్రెస్‌మీట్‌లో ప్రవేశపెట్టారు..

వారి వద్ద నుండి ఆధార్ కార్డు మోడీఫికేశన్ యంత్రం.. ఫేక్ డాక్యుమెంట్లు స్వాదీన పరుచుకుని రిమాండ్‌కు తరలించారు.. గతంలో వీరిపై మూడు కమీషనరేట్‌లు రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని డీసీపీ తెలిపారు..

**తీగ లాగితే డొంక కదులుతుంది.. ప్రభుత్వ భూములైనా..! పట్టా భూములైనా అవలీలగా కబ్జాచేసే కేటుగాళ్ళు మన మధ్యలోనే తిరుగుతున్నారని తెలిసి, పలువురు భయాదోళనకు గురవుతున్నారు.. కొందరు సొంత పార్టీ ప్రముఖుల అండ చూసుకొని రెచ్చిపోయిన నిందితులు చివరికి కటకటాల పాలయ్యారు.. బ్రతికి ఉండగానే చనిపోయినట్లు సృష్టించి, ఫేక్ డాక్యుమెంట్‌లు, తయారు చేసే ముఠామేస్త్రీ కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నేత కావడం విశేషం.. ప్రముఖ ప్రజాప్రతినిధికి కుడి భుజం పద్మక్క అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మజ పేరు మారు మోగుతుంది.. మరోవైపు నిందితుల నుండి పోలీసుల విచారణలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.. మరికొన్ని వివరాలు విచారించాల్సి ఉందని పోలీసులు తెలిపారు.. ఇందులో అధికారుల వివరాలు తెలియాల్సి ఉందని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 4:**

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..






- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామిడి వీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి భవనం, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సౌకర్యాలు చాలా బాగున్నాయని, వీటిని వంద శాతం వినియోగించాలని అన్నారు. రోజుకు ఎంత మంది ఓపి పెషంట్లు వస్తారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఓపి పెషంట్ల సంఖ్యను మరింత పెంచేలా ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.. యూపిహెచ్సిలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేశారు. రిజిష్టర్లలలో ఎప్పటికప్పుడే రికార్డులను నమోదు చేయాలని రిజిష్టర్‌లలో ఖాళీలు ఉండకూడదని సూచించారు. జ్వరాలు ఎక్కువగా విస్తరిస్తున్న సందర్భంగా జ్వరంతో వచ్చే పేషంట్లకు తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ రఘునాథస్వామి, మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు..



# జర్నలిస్టులపై కేసులు పెట్టడం సరికాదు: సుప్రీంకోర్టు..



- భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన ఉత్తర్వులు..
- ప్రభుత్వాన్ని విమర్శిస్తే..! జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టొద్దంటూ నోటీసులు..
- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) ప్రకారం జర్నలిస్టుల హక్కులకు రక్షణ ఉంటుంది..
- ఓ జర్నలిస్టు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు..

**డిల్లీ, పెన్ పవర్, అక్టోబర్ 4:** ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు రాసినంత మాత్రన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం సరైనది కాదని భారత సర్వోన్నత న్యాయస్థానం సంచలన వ్యాఖ్యలు చేదింది.. అలా చేస్తే భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లే అవుతుందని స్పష్టం చేసింది. తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ ఓ జర్నలిస్టు వేసిన పిటిషన్ విచారణ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.. ఈ కేసులో ఎటువంటి చర్యలు తీసుకోకుండా మధ్యంతర రక్షణ కల్పించింది..

ప్రభుత్వ పాలనా విభాగం లో కుల సమీకరణాలకు సంబంధించి ఉత్తర్‌ప్ర దేశ్‌కు చెందిన అభిషేక్ ఉపాధ్యాయ్ ఓ కథనం రాశారు. దీనిపై యూపీ పోలీసులతో పాటు వివిధ ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. దీనిని కొట్టివేయాలని కోరుతూ అభిషేక్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.

ప్రజాస్వామ్య దేశాల్లో భావవ్యక్తీకరణ స్వేచ్ఛను గౌరవించాలి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) ప్రకారం జర్నలిస్టుల హక్కులకు రక్షణ కల్పించాలని సూచించింది.. కేవలం జర్నలిస్టులు రాసిన కథనాలను విమర్శలుగా భావించి, క్రిమినల్ కేసులు పెట్టకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది.. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసి తదుపరి విచారణ నవంబర్ 5కు వాయిదా వేసింది..

# తెలంగాణకు కొత్త రైల్వే లైన్

**హైదరాబాద్, అక్టోబరు 4, పెన్ పవర్:** తెలంగాణలో కొత్త రైల్వే లైను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఒడిసాలోని మల్కన్ గిరి నుంచి తెలంగాణలోని భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు ఈ రైల్వే లైను నిర్మాణం కొనసాగుతుంది. మొత్తం 290 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఒడిసా, తెలంగాణ, ఏపీ, జార్కండ్, చత్తీస్ గడ్ ప్రాంతాల్లోని గిరిజన ప్రాంతాలను కలుపుతూ, సరకు రవాణాకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే ప్రాజెక్టుగా ఇది రూపుదాల్చనుంది. రూ.7383 కోట్లతో ఈ లైను నిర్మించేందుకు తాజాగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు కూడా దీనివల్ల అత్యధిక ప్రాధాన్యం దక్కబోతోంది. 34 వంతెనలు వస్తాయి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను, తూర్పు, ఈశాన్య రాష్ట్రాలకు అనుసంధానం చేయడంతోపాటు మహానది కోల్డ్ ఫీల్డ్ నుంచి దక్షిణ భారతదేశంలోని విద్యుత్తు తయారీ ప్లాంట్లకు బొగ్గు సరఫరాను వేగంగా చేయడానికి మార్గం సుగమం అవుతుంది. అంతేకాకుండా ఇనుప ఖనిజం, అల్యూమినియం పరిశ్రమలకు కూడా ఈ ప్రాజెక్టువల్ల భారీ లబ్ధి చేకూరనుంది.



వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సులభతరం అవుతుంది. ఈ మార్గంలో మొత్తం 34 పెద్ద వంతెనలతోపాటు 264 చిన్న వంతెనలు, 41 ఆర్వోబీలు, 76 ఆర్ యూబీలు నిర్మిస్తారు. భద్రాచలం వల్ల భారీ వంతెన నిర్మాణంలోకి వస్తుంది. ఖాజీపేట-విజయవాడ ప్రధాన మార్గానికి ఇది బ్రాంచ్ లైన్ అని చెప్పొచ్చు. తీర ప్రాంతానికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం తీర ప్రాంతంలో చెన్నై, నెల్లూరు, విజయవాడ, విశాఖపట్నం, భువనేశ్వర్ మీదగా కోల్ కతా వరకు రైల్వే లైను ఉంది. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఈ వరంగల్ - భద్రాచలం - మల్కన్ గిరి - జయపూర్ - టిట్లాగఢ్ మార్గం ప్రత్యామ్నాయంగా ఉంటుంది. దీనివల్ల బస్తర్ నుంచి దక్షిణ భారతదేశానికి 124 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. రాజమండ్రి, విశాఖపట్నం వంటి రద్దీ మార్గాలను దాటవేయడానికి అనువుగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు వల్ల కోటి పనిదినాల ఉపాధి కార్మికులకు లభించబోతోంది.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం

**వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్..**



**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ ఆసుపత్రుల వద్ద మందుల కొరత రాకుండా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి. సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై రివ్యూ నిర్వహించిన ఆరోగ్యశాఖ సంచాలకులు: సిరిసిల్ల జిల్లా పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా పటిష్ట కార్యాచరణను అమలు చేయాలని ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ అన్నారు. శుక్రవారం ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్లతో కలిసి సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్య కళాశాల, తెలంగాణ డయాగ్నస్టిక్ సేవలు , ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల లభ్యత తదితర వివరాలను సంచాలకులు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అత్యవసరమైన పక్షంలోనే సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహించాలని అన్నారు.

సి సెక్షన్ ఆపరేషన్లను నియంత్రించడంలో గతంతో పోలిస్తే ఇప్పుడు సిరిసిల్ల జిల్లా మంచి పురోగతి సాధించిందని, ఇదే విధానంతో ముందుకు పోవాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ ఆపరేషన్లు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి ఆడిట్ నిర్వహించాలని సంచాలకులు అధికారులను ఆదేశించారు

జిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలని అన్నారు. పి.సి.ఎన్.బీ యాక్ట్ అమలు జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని, నూతన స్కానింగ్ సెంటర్లు, పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు కమిషనర్ అనుమతి తప్పనిసరని అన్నారు.జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలని, ఆడపిల్లలు భ్రూణ హత్యలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పి.సి.ఎన్.బి యాక్ట్ అమ్మలకు సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శాంపిల్స్ సేకరించి డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రేడియాలజీ విభాగానికి సంబంధించి కూడా పరీక్షల నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించేలా చూడాలని అన్నారు.సిరిసిల్ల జిల్లాలోని వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మంజూరైన స్టాఫ్, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టాఫ్ ఖాళీలు మొదల వివరాలను తెలుసుకున్నారు. వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రి నిర్మాణ పనులు 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

సిరిసిల్ల జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను సంచాలకులు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ లను నిశ్చితంగా పరిశీలించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మెడికల్ సూపరింటెండెంట్లు లక్ష్మీనారాయణ, పెంచలయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముందు గ్రూప్1 పోస్టర్ల కలకలం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ముందు గ్రూప్ 1 పోస్టర్లు కలకలం రేపాయి. కమిషన్ కార్యాలయం గోడలకు,గేట్లకు పోస్టర్లు వెలిసాయి. నాంపల్లి లోని టీజీపీఎస్సీ, హైదర్ గూడ లోని తెలుగు అకడమిూ ముందు పోస్టర్లు కనిపించాయి. తెలుగు అకాడమి పుస్తకాలు పోటీ పరీక్షలకు ప్రామాణికం కాదని... ప్రభుత్వం కోర్టుకు చెప్పిన నేపథ్యంలో వాటిని ఎవరు కొనవద్దని విజ్ఞప్తి చేస్తూ పోస్టర్లు లో పేర్కోన్నారు. అలాగే టిజీపీఎస్సి ముందు నేను ఒక నియంతని.... తప్పు జరిగితే ఒప్పుకోను అని పోస్టర్లు వెలిసాయి. గ్రూప్1 లో 150ప్రశ్నలు తయారు చేయలేని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎందుకు అంటూ సిగ్గు..సిగ్గు అని పోస్టర్లలో వ్యాఖ్యాలున్నాయి.

## ప్రమాదానికి గురైన వైకాపా కార్యకర్తను పరామర్శించిన పార్టీ నేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్.టి.పి.సి లో ఉద్యోగ నిమిత్తం పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ పడిపోయి ప్రమాదానికి గురై కాలికి శస్త్ర చికిత్స చేసికొని చికిత్సపొందుతున్న పరవాద వై.సి.పి సీనియర్ కార్యకర్త పైల రాధాకృష్ణను స్థానిక ఆద్య హాస్పిటల్ లో శుక్రవారం నాడు మండల వైకాపా నాయుకులు రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు వారిని కలిసి పరామర్శించి, ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వీరితో పాటు పరవాద ఉపసర్పంచ్ బండారు రామారావు, వైసీపీ నాయకులు పైల హరీష్, వర్రీ హరి, కసిరెడ్డి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

## భార్యను చంపిన కేసులో భర్త అరెస్ట్ ...

**కొలిమిగుండ్ల:అక్టోబర్ 4, పెన్ పవర్:** కొలిమిగుండ్ల మండలం లోని కనకాద్రి పల్లె గ్రామానికి చెందిన బైలేని రామమోహన్ అనే నిందితున్ని శుక్రవారంనాడు కొలిమిగుండ్ల సీ.ఐ రమేష్ బాబు అరెస్టు చేశారు. భార్య పార్వతి పై అనుమానంతో రామమోహన్ గురువారం తెల్లవారుజామున గొడ్డలితో తలపై నరికి చంపి పారిపోయాడు. ఈ కేసులో నిందితుడైన బైలేని రామ మోహన్ ను సీ.ఐ రమేష్ బాబు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## నాటు బాంబు తయారీదారుల ముఠా అరెస్టు

**హుస్నాబాద్ పెన్ పవర్:** హుస్నాబాద్ నాటు బాంబులను తయారు చేస్తున్న వ్యక్తితోపాటు జంతువులు, వణ్యప్రాణులను వేటాడుతున్న ముఠాను పట్టుకుని ఐదుగురి వ్యక్తులను రిమాండ్ కి తరలించినట్లు హుస్నాబాద్ సీఐ కొంద్ర శ్రీను తెలిపారు. హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరాలు సీఐ శ్రీను వెల్లడించారు. గత కొన్ని రోజుల క్రితం మిర్జాపూర్ లో గుర్తు తెలియని వ్యక్తులు గుట్ట పక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రాల వద్ద జంతువులు, వన్యప్రాణులు కోసం నాటు బాంబులు పెట్టారు. ప్రమాదవశాత్తు ఆ బాంబు పేలి అదే గ్రామానికి చెందిన ఎమ్ డి. ఖలిం వ్రేళ్ళకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించారు.

బాధితుడు అన్న తాజుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశామన్నారు. మిర్జాపూర్ గ్రామంలోని ఓ ఇంటిలో నాటు బాంబులు ఉన్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లడంతో నాటు బాంబులు దొరికాయని తెలిపారు. నాటు బాంబులు తయారు చేస్తున్న పిట్టల స్వామి, బద్దనపురం తిరుపతి, ఎరుకల తిరుపతి, కందుకూరి భాస్కర్, కమ్మరి భాస్కర్, ఇటిక్యాల సతీష్ ల పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. వన్యప్రాణులను జంతువులను వేటాడేందుకు నాటు బాంబులు పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ సిఐ కొంద్ర శ్రీను హెచ్చరించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్, కానిస్టేబుల్స్ నరేష్,రాజు, శేఖర్, తదితరులున్నారు.

# ఏబీవీ కాలేజీ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్

**జనగామ పెన్ పవర్:** జనగామ ఏబీవీ కాలేజ్ ఉమేన్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ జరిగింది. దాదాపు 15 మంది ఇంటర్ విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారికి ఆర్ఎంపీ తో రహస్యంగా హాస్టల్లో చికిత్స అందించారు. నలుగురి ని, జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై యాజమాన్యం స్పందించడంలేదు

## 40వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ లో ప్రజల విన్నపాలు

సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, వారికి అన్ని విధాల అండగా నిలుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ 40వ రోజు ప్రజాదర్బార్ కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రిని స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. ఆయా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

## తపోవనంలో యనమల పూజలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కుమ్మరిలోవ తపోవనంలో దేవి శర్నవరాత్రి వేడుకలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి.పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి విశేషపూజలు జరుగుతున్నాయి. నవరాత్రుల రెండవ రోజున అమ్మవారుశ్రీబాలత్రిపురసుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రాజరాజేశ్వరిమాతకు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ పాదం పూజ నిర్వహించారు.అనంతరం స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు.

## టూరిజం కార్పోరేషన్ డైరెక్టర్ గా గంటా స్వరూప దేవి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా జనసేన రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప దేవి శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. విజయవాడ ఆటోనగర్ లోని ఏపీ టూరిజం కార్పొరేషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

అనంతరం ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ నీ మర్యాదపూర్వకంగా గంటా స్వరూప దేవి కలిసారు.తరువాత ఏపీ ఎం ఎస్ ఎం ఇ చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన జనసేన అధికార ప్రతినిధి టీ. శివశంకర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ భక్తులుగా కొందరు పోలీసులు అధికారులు



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ ,గట్టు రాంచందర్ రావు ,మన్నె గోవర్ధన్ రెడ్డి ,బీ ఆర్ ఎస్ లీగల్ టీమ్ సభ్యులు జక్కుల లక్ష్మణ్ ,కళ్యాణ్ ,లలిత రెడ్డి శుక్రవారం నాడు తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ .రాష్ట్రం లో కొందరు పోలీసులు కాంగ్రెస్ భక్తులుగా మారి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఖమ్మం లో మా నేతలపై ,హైదరాబాద్ లో మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ వాళ్ళు పోలీసుల సమక్షంలో దాడులు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. కాంగ్రెస్ వాళ్లు ఎలాంటి పోస్టులు పెట్టినా వారిపై కేసులు పెట్టడం లేదని అన్నారు.

చెన్నూరు ఎమ్మెల్యే గా గెలిచిన వివేక్ ఎన్నికలపుడు తన విశాఖ కంపెని నుంచి విజిలెన్సు సెక్యూరిటీ అనే సూట్ కేస్ కంపెనీ కి ఎనిమిది కోట్ల రూపాయలు అక్రమంగా బదిలీ అయ్యాయి. అపుడే ఈసీ కి ఈడీ కి నేను పిర్యాదు చేశాను.

నవంబర్ 23 ,2023 న ఈడీ విడుదల చేసిన ప్రెస్ నోట్ లో వివేక్ సూట్ కేసు కంపెనీ కి అక్రమంగా నగదు బదిలీ చేశారని నిర్ధారించింది. జనవరి 24 ,2024 లో కూడా వివేక్ ను ఈడీ విచారించింది. ఈడీ విచారణ ఇంకా కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర పోలీసులు మాత్రం ఆగస్టు లో ఈ కేసును మిస్టేక్ ఆఫ్ ఫాక్ట్స్ కింద మూసి వేస్తున్నట్టు కోర్టు కు పిటీషన్ ద్వారా తెలిపారు. ఈ పిటిషన్ ను సవాల్ చేస్తూ నాంపల్లి కోర్టు లో ప్రొటెస్ట్ పిటిషన్ వేశాము. రేవంత్ దగ్గర హోం శాఖ ఉంది కనుక వివేక్ ను కాపాడే యత్నం చేశారు. రేవంత్ వివేక్ ను కాపాడలేరు. అవసరమైతే హై కోర్టు ,సుప్రీం కోర్టు తలుపు కూడా తడతాం. వివేక్ ను రేవంత్ కాదు కదా భగవంతుడు కూడా కాపాడలేడని అన్నారు.

సూట్ కేసు కంపెనీ ద్వారా ఎన్నికలకు డబ్బులు పంపి వివేక్ ఓటర్లను ప్రభావితం చేశారు. ఈడీ కేసులో వివేక్ జైలుకు వెళ్లడం ఖాయం ,ఎమ్మెల్యే పదవి ఊడటం ఖాయం ,చెన్నూరు కు ఉప ఎన్నిక రావడం ఖాయం. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ. రేవంత్ విష కౌగిలి లో పోలీసులు బంధీ కావొద్దు. రేవంత్ రెడ్డి ఏది చెబితే పోలీసులు అది చేస్తారా ?. ఇన్కమ్ టాక్స్ ,ఈడీ లోతైన విచారణ చేస్తుంటే రాష్ట్ర పోలీసులు వివేక్ కేసును ను ఎలా మూసేస్తారు ? పీ లో ఏం జరుగుతుందో ఇక్కడి పోలీసు అధికారులు చూడటం లేదా ? రేవంత్ రాజకీయాల కోసం పోలీసులు మసి ఎలా అంటించుకుంటారు ? పోలీసు అధికారులు కాంగ్రెస్ ఏజెంట్లుగా మారిపోవద్దు. జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయి. పోలీసులు ప్రేక్షక పాత్ర మానుకోవాలని అన్నారు.

# గ్రూప్ 1 పిటిషన్లపై తీర్పు రిజర్వ్.. మెయిన్స్ రాసే అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్- 1 పరీక్షపై దాఖలైన పిటిషన్లపై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. గ్రూప్ 1 పరీక్షకు సంబంధించి దాఖలైన వేర్వేరు పిటిషన్లపై (అక్టోబర్ 4) విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం.. ఇరువర్గాల వాదప్రతివాదనలు పూర్తిగా విని తీర్పును హోల్డ్లో పెట్టింది. కాగా, ఈ ఏడాది జూన్ 9వ తేదీన 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది. జూన్ 13వ తేదీన ప్రిలిమినరీ కీ రిలీజ్ చేసింది. ఈ క్రమంలోనే గ్రూప్ 1 పరీక్షకు సంబంధించి కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రిలిమినరీ 'కీ' లో తప్పులు ఉన్నాయని.. కీని రీ నోటిఫికేషన్ చేయాలని కొందరు, గ్రూప్ 1 పరీక్షల్లో ఎస్టీ రిజర్వేషన్లను సవాల్ చేస్తూ మరీ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై హైకోర్టు ఇవాళ విచారణ చేపట్టగా.. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితా విడుదల చేయాలని అభ్యర్థుల తరుపు లాయర్ న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. సబ్జెక్ట్ నిపుణుల కమిటీ అన్ని పరిశీలించాకే 'కీ' రూపొందించామని.. కీలో తప్పులు ఉన్నాయంటూ కొందరు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేయాలని టీజీపీఎస్సీ తరుపు లాయర్ వాదించారు.త్వరలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయని.. ఈ సమయంలో కోర్టులు జోక్యం చేసుకుంటే మెయిన్స్కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని టీజీపీఎస్సీ పేర్కొంది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ నెల (అక్టోబర్) 21వ తేదీ నుంచి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గ్రూప్ 1 పిటిషన్లపై హైకోర్టు తీర్పు హోల్డ్ చేయడంతో మెయిన్స్ రాసే అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది.

## మహాలక్ష్మి దేవాలయంలో నవరాత్రి ప్రత్యేక పూజలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్ పెన్ పవర్:** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని మహిమాన్విత మహాలక్ష్మి ఆలయంలో తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శుక్రవారం నవరాత్రి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు మహాలక్ష్మి దేవి గాయత్రీ దేవిగా పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించి మంథని నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూడు తల్లి అని ఆయన కోరుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వర్ణకార సంఘ భజన బృందం తో పాటు మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని, మహాలక్ష్మి అమ్మవారికి కీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్లి రమా సురేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, ఒడ్నాల శ్రీనివాస్, దుద్దిళ్ల గణపతి, ఆకుల కిరణ్, సోషల్ మీడియా ఇన్చార్జి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హన్మంతునిపేట భజన మండలికి నేషనల్ యూనికాన్ అవార్డు



**హైదరాబాద్ పెన్ పవర్:** మండలంలోని హన్మంతుని పేట గ్రామానికి చెందిన శ్రీ రామకృష్ణ భజన మండలికి నేషనల్ యునికాన్ అవార్డు వరించింది. ఏపీ తిరుపతిలో స్వరవాని కల్చర్ అకాడమి, స్నేహా కల్చర్ అకాడమి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నైపుణ్య ప్రదర్శనతో శ్రీ రామకృష్ణ భజన మండలి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో భజన మండలి సభ్యులకు మేడగోని శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డులను అందించి అభినందించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు నాగల మల్లాల వెంకటేశం, బయ్య కొమురయ్య, కారుపాకల కనకయ్య, సత్యం, ఆరేపల్లి రాయలింగు, కందుల గురుస్వామి, కంది చంద్రయ్య, గుర్రాల శంకర్, యాదగిరి రమేష్, చేరాలు, అడప సతీష్, బాల్సాని శంకర్, సురభి నందరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏబీవీ కాలేజీ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్

**జనగామ పెన్ పవర్:** జనగామ ఏబీవీ కాలేజ్ ఉమేన్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ జరిగింది. దాదాపు 15 మంది ఇంటర్ విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారికి ఆర్ఎంపీ తో రహస్యంగా హాస్టల్లో చికిత్స అందించారు. నలుగురి ని, జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై యాజమాన్యం స్పందించడంలేదు

# జగన్ హయాంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తే ఏమైంది?: తెలంగాణ పోలీసులకు బాల్క సుమన్ హెచ్చరిక

జగన్ హయాంలో తప్పు చేసిన వారిని చంద్రబాబు ఇంటికి పంపించారన్న సుమన్

తెలంగాణలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని విమర్శ

రేవంత్ రెడ్డి అడుగులకు మడుగులొత్తుతున్నారని ఆగ్రహం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీలో జగన్ హయాంలో అత్యుత్సాహం ప్రదర్శించిన ఐపీఎస్‌ల పరిస్థితి ఏమైంది? తప్పు చేసిన పోలీస్ అధికారులను చంద్రబాబు వచ్చాక ఇంటికి పంపించారనే విషయం గుర్తుంచుకోవాలి... అంటూ తెలంగాణ పోలీసులు, అధికారులకు బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ హెచ్చరించారు. ఏపీలో చేసిన తప్పుకు ముగ్గురు ఐపీఎస్ అధికారులు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... చెన్నూరు నియోజకవర్గానికి ఉపఎన్నికలు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. సూట్ కేస్ కంపెనీలకు డబ్బులు పంపిన వ్యవహారంలో చెన్నూరు ఎమ్మెల్యే జైలుకు పోవటం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వివేక్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కాదు కదా... భగవంతుడు కూడా వివేక్‌ను కాపాడలేరన్నారు.

ఈడీ కేసు కొనసాగుతుంటే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. వివేక్ కేసు వ్యవహారంలో సుప్రీంకోర్టు వరకు వెళతామన్నారు. వివేక్ ఎన్నికల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆరోపించారు. తెలంగాణ పోలీసులకు స్వామిభక్తి ఎక్కువైందని... రేవంత్ రెడ్డి అడుగులకు మడుగులొత్తుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులు భవిష్యత్తులో బలికాక తప్పదని హెచ్చరించారు. ఈడీ విచారణ జరుగుతోన్న కేసును పోలీసులు ముగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏపీలోని తాజా పరిణామాలను తెలంగాణ పోలీసులు గమనించాలని హితవు పలికారు.

# ప్రతి సి-సెక్షన్ ఆపరేషన్ కు ఆడిట్ ఫాం నమోదు చేయాలి

### సి సెక్షన్ ప్రసవాలను 60 శాతానికి తగ్గించాలి

### సి సెక్షన్ ఆదికంగా చేస్తున్న ఆసుపత్రుల తనీఖీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ల్లాలో జరిగే ప్రతి సి-సెక్షన్ ప్రసవానికి సంబంధించి ఆడిట్ ఫాం నమోదు చేయాలని, సి- సెక్షన్ ఆపరేషన్ నియంత్రణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సి- సెక్షన్ ప్రసవాల నియంత్రణ పై ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్ట్ డాక్టర్లతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మన పెద్దపల్లి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో 90 శాతం సి- సెక్షన్ ప్రసవాలు జరుగుతున్నాయని, వీటిని 60 శాతానికి తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో 70 శాతం కంటే తక్కువ సి-సెక్షన్ ప్రసవాలు జరుగుతుండగా, మరికొన్ని ఆస్పత్రులలో 100 శాతం అవుతున్నాయని, సి-సెక్షన్ ఆపరేషన్ రేట్లు తగ్గించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సి-సెక్షన్ ఆపరేషన్ సంబంధించి కేసు వివరాలను ఆడిట్ ఫామ్ నింపాలని అన్నారు. అధికంగా సి- సెక్షన్ ఆపరేషన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి బృందాలు ఆకస్మికంగా తనిఖీ చేసి సి- సెక్షన్ ఆపరేషన్ ఆడిట్ చేస్తాయని అన్నారు. సి- సెక్షన్ ద్వారా ప్రసవాలు చేసే సమయంలో తగిన ప్రోటోకాల్ పాటించాలని, ప్రోటోకాల్ ప్రకారం ఫోటోగ్రఫీ ఇతర స్టెప్స్ ను రికార్డ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అనవసరపు సి- సెక్షన్ ఆపరేషన్ జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో వీల్లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భిణీలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహిం చాలని, సాధారణ ప్రసవం జరిగేందుకు పాటించాల్సిన పద్ధతుల పై వారికి అవగాహన కల్పించాలని అన్నారు. అంత కుముందు అనేమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అనేమియా నివారణకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.